తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
13 జూలై 2026



# రెండు జీవనదుల సాక్షిగా..
# నడిగడ్డ గుండె కోత!



- ఒక పక్క కృష్ణ.. మరోపక్క తుంగభద్ర.. అయినా ఎండిపోతున్న గద్వాల చేలు!
- కృష్ణ,తుంగభద్రలున్నా తప్పని నీటి కష్టాలు
- ప్రాజెక్టుల్లో తగ్గిన నీరు,తాగుకు,సాగుకు ప్రణాళికలు ఎక్కడ?

ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు ఆలస్యం కావడం, తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వలు అడుగంటడం జోగులాంబ గద్వాల రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఒకపక్క జూరాల ప్రాజెక్టు, మరోపక్క తుంగభద్ర నీటి లభ్యతకు అవకాశం ఉన్నప్పటికీ, తొలకరిలో వరుణుడు ముఖం చాటేయడంతో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది.ఎల్‌నినో సృష్టించిన గందరగోళంజోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ రంగం పూర్తిగా కృష్ణా, తుంగభద్ర నదులపై ఆధారపడి ఉంది. గద్వాల, అయిజ, రాజోళి తదితర ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రుతుపవనాలు సకాలంలో రాకపోవడం, క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాభావం కారణంగా జూరాల ప్రాజెక్టుకు, తుంగభద్ర డ్యామ్‌కు ఆశించిన స్థాయిలో ఇన్‌ఫ్లోలు అందలేదు. దీనివల్ల ప్రాజెక్టులు నిండుకుండలా ఉన్నా నీటిని విడుదల చేయడానికి అధికారులు వెనుకాడుతున్నారు.రైతన్నల ఎదురుచూపులు - దయనీయ పరిస్థితిజిల్లాలోని రైతులు పంటల పెట్టుబడుల కోసం అప్పులు చేసి విత్తనాలు వేయడానికి సిద్ధమయ్యారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 12 (జనంసాక్షి):



వార్త మెయిన్ పేజీలో..



## నేడు వనపర్తిలో రూ.359.09 కోట్ల హెచ్‌ఏఎం రోడ్ల పనులకు శంకుస్థాపన

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటన.. భారీ బైక్ ర్యాలీ

**వనపర్తి బ్యూరో, జూలై 12 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు వనపర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో రూ.359.09 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హెచ్‌ఏఎం (హైబ్రిడ్ అన్యుటీ మోడల్) రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన పనుల విలువ సుమారు రూ.139 కోట్లుగా అధికారులు తెలిపారు.

మంత్రి గద్వాల్ నుంచి వనపర్తికి చేరుకుని ముందుగా మర్రికుంట పాలకేంద్రం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తల స్వాగతం స్వీకరించనున్నారు. అనంతరం నర్సింగయ్యపల్లి సమీపంలోని డిగ్రీ కళాశాల వద్ద నిర్వహించే కార్యక్రమంలో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.

శంకుస్థాపన అనంతరం సుమారు వెయ్యి మంది కార్యకర్తలు, యువతతో కలిసి కార్లు, బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీ గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ గాంధీ చౌరస్తా, ఇందిరా గాంధీ చౌరస్తా, భగీరథ చౌరస్తా మీదుగా ఆర్జీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు చేరుకుంటుంది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొననున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ ప్రజాప్రతినిధులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలకు నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## జిల్లాలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



**మెదక్ బ్యూరో చీఫ్ , జూలై 12 (జనంసాక్షి):** జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (ఎన్‌డీడీ) కార్యక్రమానికి మెదక్ జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 1,81,425 మంది పిల్లలను గుర్తించగా, వారికి పంపిణీ చేసేందుకు 2,36,400 అల్బెండజోల్ మాత్రలను సిద్ధంచేసి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు.

పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, చైల్డ్‌కేర్ హోమ్స్ తదితర సంస్థల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించడంతో పాటు చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జూలై 13న మాత్రలు తీసుకోలేని పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.అల్బెండజోల్ మాత్రలు కడుపులోని నులిపురుగులను నిర్మూలించి పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను తగ్గించి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయని కలెక్టర్ వివరించారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మీడియా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# రాజస్థాన్లో 13 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు డి.శారద

**మక్తల్, జూలై 12 (జనంసాక్షి):** రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్‌లో వెలుగుచూసిన దారుణమైన అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన నిందితులను కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు డి.శారద డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టియూసిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ గంగానగర్ ప్రాంతానికి చెందిన 13 ఏళ్ల మైనర్ బాలిక తన స్నేహితురాలిని కలవడానికి వెళ్లిన సమయంలో ఒక ఈ-రిక్షా డ్రైవర్ ఆమెను కిడ్నాప్ చేశాడు. ఆ తర్వాత ఆమెను వేర్వేరు ప్రాంతాలకు, ముఖ్యంగా స్థానిక హోటళ్లకు తరలించి సుమారు 5 రోజుల పాటు నిర్బంధించారు. దాదాపు 30 మందికి పైగా మృగాళ్లు ఆమెపై వరుసగా సామూహిక అత్యాచారానికి పాల్పడడం క్రూరత్వం అన్నారు.

ఈ కేసులో ప్రధాన సూత్రధారి, ఈ-రిక్షా డ్రైవర్‌తో పాటు నిందితులకు సహకరించిన హోటల్ మేనేజర్లు, యజమానులను పోలీసులు అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. జాతీయ మహిళా కమిషన్ జోక్యం చేసుకొని విచారణ జరిపి తగిన శిక్ష పడేవిధంగా అక్కడి ప్రభుత్వాలని ఆదేశించాలని కోరారు. విచారణ తదుపరి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం



జరిగే విధంగా రాజస్థాన్ ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఇలాంటి ఘటనలు దేశంలో అనేకంగా జరుగుతున్నప్పటికీ వాటికి పూర్తి పరిష్కారం చూపడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందనే అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి, సంధ్య, పద్మమ్మ, ఉషా, మంజుల, కేశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడలో ఈ నెల 28న
# గ్రామదేవత గజలమ్మ అవ్వ జాతర



**ధన్వాడ, జూలై 12 (జనంసాక్షి):** ఆదివారం రోజు ధన్వాడ మండల కేంద్రంలోని గ్రామదేవత గజలమ్మ అవ్వ ఆలయం వద్ద అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు పాల్గొని, గ్రామదేవత గజాలమ్మ అవ్వ జాతరను ఈ నెల 28వ తేదీన నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. జాతరను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. అలాగే గ్రామ ప్రజలందరూ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు.

# పెబ్బేరులో కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెబ్బేరు, జూలై 12 (జనంసాక్షి):** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు వల్లపురెడ్డి భాను ప్రకాశ్ రెడ్డి నూతనంగా నిర్మించిన వి.ఏ. కన్వెన్షన్ హాల్‌ను ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ముందుగా భాను ప్రకాష్ రెడ్డి దంపతులను కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాబోయే భవిష్యత్తులో పెబ్బేరు పట్టణం మరింత అభివృద్ధి చెందుతూ విస్తరిస్తోందని అన్నారు అభివృద్ధి చెందుతున్న పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన మినీ కన్వెన్షన్ హాల్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కుటుంబ వేడుకలు, సామాజిక కార్యక్రమాలు, వివిధ శుభకార్యాలకు ఈ కన్వెన్షన్ హాల్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని పేర్కొన్నారు.



ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన సౌకర్యాలతో వి.ఏ. కన్వెన్షన్ హాల్‌ను నిర్మించిన వల్లపురెడ్డి భాను ప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సతీమణి



**మక్తల్, జూలై 12 (జనంసాక్షి):** మక్తల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి, మాజీ ఎంపీటీసీ వాకిటి లలిత పాల్గొన్నారు. బొందలకుంట, పంచదేవ్ పహాడ్, ముస్లాయిపల్లి, పసుపుల గ్రామాల్లో నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, గుడిగన్ల శ్రీనివాస్ గౌడ్, పారేవుల విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

**ధన్వాడ, జూలై 12 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం, జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో జూలై 13 (సోమవారం) ధన్వాడ మండల పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు అల్బెండాజోల్ మాత్రలు ఉచితంగా అందజేయనున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మాత్రల పంపిణీ చేపడతారు. ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అల్బెండాజోల్ మాత్ర తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. ధన్వాడ మండలంలోని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి సహకరించి అర్హులైన ప్రతి చిన్నారికి, యువతకు మాత్ర అందేలా కృషి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.

# పేట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడుగా నర్సింలు



**నారాయణపేట, జూలై 12(జనంసాక్షి):** నారాయణపేట మండలం కబడ్డీ అసోసియేషన్కమిటీ ఎన్నిక తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆదేశానుసరం నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట మండలస్థాయి కబడ్డీ అసోసియేషన్‌ను ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ కమిటీ వేయడానికి నారాయణపేట జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ ఇ. కురుమూర్తి గౌడ్, యాదయ్య, బాలరాజయ్య, చంద్రశేఖర్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ మండల కబడ్డీ కమిటీ లో అధ్యక్షులుగా రిటైర్డ్ పిఇటి నర్సిములు, కార్యదర్శిగా వేణుగోపాల్ ,కోశాధికారిగా రామకృష్ణ రెడ్డిని ఎన్నుకోనారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, కార్తీక్, నర్సిములు, వెంకటప్ప, బాలరాజ్, సాయినాథ్, మౌలాయి, శ్రీధర్, రాజశేకర్, గణేష్, రమేష్, నవీన్‌లు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

- డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు
- ఎస్సై పుట్ట మహేష్

**ఉప్పునుంతల, (జనంసాక్షి):** :రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఉప్పునుంతల ఎస్సై పుట్ట మహేష్ హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టే లక్ష్యంతో పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



TG 31 T 3745 నంబర్ గల ట్రాక్టర్‌ను ఉల్పర గ్రామానికి చెందిన జిల్లెల వాసు, TS 31 TA 5181 నంబర్ గల ట్రాక్టర్‌ను ఉల్పర గ్రామానికి చెందిన ముద్దమల్ల నాగేష్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటనకు సంబంధించి ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది.

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని వారు హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు

# కల్వకుర్తి రూరల్ బీజేపీ మోర్చాల కమిటీల ప్రకటన

**కల్వకుర్తి,జులై12,(జనంసాక్షి):** కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో రూరల్ బీజేపీ నూతన మోర్చాల కమిటీలను ప్రకటించారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా తర్నికల్‌కు చెందిన కిరణ్ కుమార్ రెడ్డి,ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా వేపూర్ డిప్యూటీ సర్పంచ్ రాసమల్ల కృష్ణయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా తుర్కపల్లికి చెందిన పరశురాములు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా కుర్మిద్ద తండా డిప్యూటీ సర్పంచ్ మోహన్, యువ మోర్చా అధ్యక్షుడిగా జిల్లెల్లకు చెందిన నాప శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షులను శాలువాలతో



సన్మానించి అభినందించారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంతో పాటు బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తరగతి గది జ్ఞాపకాలకు ముప్పై ఏళ్ల వసంతం..

**గద్వాల, జూలై 12 (జనంసాక్షి):** 30 ఏళ్ల అనుభవాలను నెమరేసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఈ రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1996-97 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పట్టణంలోని అనంత ఫంక్షన్ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళతాళాలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శాలువా, పూలమాలలతో పట్టు వస్త్రాలు మరియు పండ్లు ఫలహారాలతో నారికేల ఘనంగా సన్మానం చేశారు. ముప్పై ఏళ్ల తర్వాత చదువు చెప్పిన



ఉపాధ్యాయులను గుర్తించుకొని వారిని స్వయంగా తీసుకొచ్చి ఇలా సన్మానించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, మా జీవితంలో ఇది ఒక తీపి గుర్తుగా గుర్తించుకుంటామని ఉపాధ్యాయులు తమ సంతోషం వెలిబుచ్చారు. భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, జులై 12 (జనంసాక్షి):** మండలం పరిధిలోని దాసరపల్లి గ్రామంలో ఆదివారంఇందిరమ్మ గృహప్రవేశ ఇల్లును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామానికి చెందిన సర్వేష్ నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ గడ్డం కృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీలు రాజారెడ్డి,విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి,సర్పంచ్ వెంకటేష్, నాయకులు దివాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఎస్ఐ కురుమూర్తి ఉక్కుపాదం

- దాసర్లపల్లి నుంచి అక్రమ ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత..
- డ్రైవర్,యజమానిపై కేసు నమోదు





**కల్వకుర్తి,జులై12,(జనంసాక్షి):** అక్రమ ఇసుక రవాణాపై కల్వకుర్తి పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. దాసరపల్లిగ్రామంనుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న భారీ వాహనాన్ని శనివారం రాత్రి కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు రఘుపతిపేట గ్రామ పరిధిలోని రామగిరి వద్ద పట్టుకున్నారు. అనంతరం వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై వాహన డ్రైవర్‌తో పాటు యజమానిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ప్రభుత్వ సహజ వనరులను అక్రమంగా తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కురుమూర్తి హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రజలు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## బీజేవైఎం మండల అధ్యక్షుడిగా నాప శివసేన కురుమ



**కల్వకుర్తి, జులై12, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వివిధ మోర్చాల నూతన అధ్యక్షులను ప్రకటించారు. ఇందులో బీజేవైఎం కల్వకుర్తి మండల అధ్యక్షుడిగా జిల్లెల్ల గ్రామానికి చెందిన నాప శివసేన కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు శివసేన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేస్తానని చెప్పారు.

మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గాప్రసాద్, రాంచంద్రా రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ నర్సింహా, సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, వివిధ మోర్చాల అధ్య క్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## శాలివాహన జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా పరుశురాముడు



**పెబ్బేరు జూలై12 (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర శాలివాహన సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు పిలుపు మేరకు వనపర్తి జిల్లా శాలివాహన సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు బుద్దారం నరసింహ, బొడ్డుపల్లి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. పెబ్బేరు కు చెందిన సూర్యవంశం పరుశ రాముడును జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు మాట్లాడుతూ....పూర్వకాలం నుంచి చేతివృత్తి ద్వారా కుమ్మరి శాలివాహనులు ఎంతో ప్రాముఖ్యత సాధించారని, ప్రస్తుతం ఆదరణ కరువవడంతో చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.ప్రభుత్వం కుమ్మరి శాలివాహనుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు.వృత్తిపరంగా తయారయ్యే మట్టి పాత్రలు వంటివి ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన సామాజిక కార్పొరేషన్లకు మంజూరు చేసే విధంగానే శాలివాహన కార్పొరేషన్కు నిధులు మంజూరు చేయాలన్నారు. ఈనాటి వరకు జిల్లా కేంద్రంలో శాలివాహన సంఘం భవనం లేకపోవడం బాధకారమన్నారు, నూతనంగా శాలివాహన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంతో మండలంలోని శాలివాహనులు హర్షం తెలిపారు.

## 14న ఉప ముఖ్యమంత్రిచే విద్యుత్ స్టేషన్ ప్రారంభం

**మల్దకల్, జూలై 12 (జనంసాక్షి):** మండల పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రానున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.గ్రామం సమీపంలోని 33/ 11 కెవి విద్యుత్ సబ్టేషన్ పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. ద

ఈనెల 14వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతులమీదుగా ప్రారంభం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.ఇప్పటికే సబ్ స్టేషన్ వద్ద పనులను పూర్తిగా చేసినట్లు తెలుస్తుంది.

ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డితోపాటు పటేల్ ప్రభాకర్ రెడ్డి,రమేష్ రెడ్డి,పెద్ద వీరన్న,చంద్రశేఖర్ రెడ్డి, వెంకటన్న,వెంకట్ రెడ్డి, సర్పంచ్ భగవంతు, వెంకటేశ్వర్ రెడ్డి,మధు స్థలాన్ని పరిశీలించారు.

## శోకసంతప్త కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థికసాయం



**కల్వకుర్తి, జులై12, (జనంసాక్షి):**
కల్వకుర్తి మున్సిపాలిటీ పద్మశ్రీనగర్ కాలనీకి చెందిన హనుమత్ శ్రీను అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మిషన్ భగీరథ మాజీ ఉపాధ్యక్షుడు ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు, 3వ వార్డు కౌన్సిలర్ రాము నాయక్, మాజీ కౌన్సిలర్ నూనె యాదమ్మ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీఓ



**చిన్నంబావి, జూలై 12 (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కొల్లాపూర్ ఆర్డీఓ (ఈఆర్ఓ) బన్సీలాల్, చిన్నంబావి తహసీల్దార్ శ్రీనివాసులు ఆదివారం మండలంలోని దగడపల్లి, అమ్మాయిపల్లి, పెద్దమారూర్ గ్రామాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ బన్సీలాల్ మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారులు బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ నెల 20వ తేదీలోపు ప్రభుత్వం అందజేసిన ఎస్ఐఆర్ ఫారాలను పూర్తిగా నింపి బీఎల్ఓలు, జీపీఓలు లేదా అంగన్‌వాడీ టీచర్లకు అందజేయాలని కోరారు. గడువులోపు ఫారాలు సమర్పిస్తే ఓటరు జాబితాలో వివరాలను సరిచేసి నమోదు చేసే అవకాశం ఉంటుందని, ఆలస్యం చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ గడువులోపు ఫారాలు అందజేస్తే వాటిలోని వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసి ఎన్నికల అధికారులకు పంపుతామని చెప్పారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కురుమయ్య, జీపీఓ శ్రీశైలం, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవిన్యూలో నిబద్ధతతో సేవలందించిన మదన్మోహన్

- సన్మానించిన ప్రహ్లాద రావు



**మల్దకల్,జులై 12 (జనంసాక్షి):** మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన డి. మదన్మోహన్ రెవిన్యూలో తహసిల్దార్ గా సుదీర్ఘకాలం నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఈవెంట్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభ ఘనంగా జరిగింది. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సమాజ సేవలోనూ చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ ఆచారి,చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇళ్లకు శ్రీకారం.. లబ్ధిదారుల గృహప్రవేశాలు ప్రారంభం.



**మహమ్మదాబాద్, జూలై 12 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇంద్రమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహమ్మదాబాద్,మండలంలోని ఆముదాల గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బొట్లగడ్డ తండాలో నూతనంగా నిర్మించిన ఇంద్రమ్మ ఇల్లును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ,ఆముదాలగడ్డ తండా సర్పంచ్ రామ్‌చందర్ ప్రారంభించారు.ఈసందర్భంగా కేఎం నారాయణ మాట్లాడుతూ..పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా ఉచితంగా గృహాలు అందజేస్తామని తెలిపారు.ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ..ప్రతి పేద కుటుంబం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం. నారాయణ, ఆముదాల గడ్డతండా సర్పంచ్ రామచందర్,ఉపసర్పంచ్ హరిచందర్,ముందలితండా సర్పంచ్ ఆంజ్యానాయక్,కొలిమికుచ్చతండా సర్పంచ్ అరుణ్ రాజు పాల్గొన్నారు.

# రాజకీయ జగడాలు కాదు.. సాగు జలాలు ఇవ్వాలి సాంబశివరావు



**వనపర్తి బ్యూరో, జులై 12 (జనంసాక్షి):** రాష్ట్రంలో రాజకీయ దిగడాలు మాని సాగు జలాలను అందించేందుకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే సీపీఐ శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ ఉమ్మడి జిల్లా మూడు రోజుల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి రిజర్వాయర్ నింపి నీళ్లు ఇవ్వాలని హరీష్ రావు, కేటీఆర్, నింపితే తెగి కొట్టుకుపోయి నష్టం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని దీనిపై నీచ రాజకీయాలు, బూతు పురాణం సరికాదని, సంయమనం పాటించాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ వ్యాఖ్యలను తీరును సిపిఐ ఖండిస్తోందన్నారు. మూడేళ్ల క్రితం కాళేశ్వరం పిల్లర్లు కుంగుబాటుపై మూడేళ్ల క్రితం నేషనల్ డ్యామ్ సేఫ్ అథారిటీ పరిశీలించి సిడబ్ల్యుసికి నివేదిక పంపిన ఇంతవరకు సిడబ్ల్యుసి తుది నిర్ణయం తీసుకోలేదన్నారు. కాళేశ్వరం విషయంలో రాజకీయ నిర్ణయాలు సరికాదని సిడబ్ల్యుసి నివేదిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించిన కేంద్రం తెలంగాణ ఏ ప్రాజెక్టుకు ఇంతవరకుజాతీయ హోదా ఇవ్వలేదని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రకు పోలవరం కు జాతీయ హోదా కల్పించినందుకు తెలంగాణ పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కల్పిస్తేనే సమన్యాయం జరుగుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు రంగారెడ్డి నల్గొండ జిల్లాలకు సాగునీరు అందుతుందన్నారు. దేశ సంపద కొందరి చేతిలో కేంద్రీకృతమయ్యే విధానాలను అనుసరిస్తుందని, పేదల సంక్షేమ పథకాలను ఉచితాల పేరుతో ఎత్తివేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని, అలాంటప్పుడు కార్పొరేట్లకు బహుళ జాతి కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఉచితపథకాలపై విష ప్రచారం చేస్తున్న కేంద్రం, మౌన జాతి కంపెనీలకు ఇస్తున్న లక్షల కోట్ల రాయితీపై ఎందుకు ప్రచారం చేయటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, పేదల గుడిసెలను కూలిస్తే పాలకుల గుండెల్లో గుణపాలు దిగుతాయని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9 నుంచి 16 వరకు దేశవ్యాప్తంగా పాద యాత్రలు నిర్వహిస్తున్నామని సెప్టెంబర్ 1న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఢిల్లీలో భారీ ప్రజా ప్రదర్శన నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలన్నారు. ఈరోజు సిపిఐ నేత జితేందర్ రెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ విప్లవోద్యమ చరిత్ర అంశంపై తరగతులు బోధించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ, రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కేశవులు గౌడ్, సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి గద్వాల జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు నారాయణపేట జిల్లా కార్యదర్శి నరసింహులు వివిధ జిల్లాల నాయకులు రమేష్ సురేష్ శ్రీరామ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గల్లీలో ఎస్ఐఆర్‌పై
# ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలి

- **బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ**



**నారాయణపేట జూలై 12 (జనం సాక్షి):** ఎస్ ఐ ఆర్ పూర్తి అయ్యే వరకు ప్రతి కార్యకర్త ప్రతి గల్లీలో క్రియాశీలంగా పని చేసి అర్హుల ఓట్లను సురక్షితం చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ కోరారు.ఆదివారందామరగిద్ద మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు సంజీవ గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగురావు మాట్లాడుతూ జూలై 25వ తేదీ వరకు మన పల్లెల్లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ లిస్ట్ ప్రక్షాళన కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొనాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఎస్ఐఆర్‌లో పాల్గొంటూనే బూత్ స్థాయి నుంచి ఉద్యమాలను నిర్మించాలని పార్టీ భవిష్యత్తు ఉద్యమాలపై ఆధారపడి ఉందన్నారు.అందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ఉద్యమంతో ప్రజల వెంబడి ఉంటూ రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, జేఏసి వెంకటయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## కంబాలపూర్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ పక్రియను
# ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్ వరలక్ష్మి



**శ్రీరంగాపూర్, జూలై 12 (జనం సాక్షి):** ఎస్ఐఆర్ 2002 జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ఎస్ఐఆర్లో భాగంగా కంబల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ నమోదు తాసిల్దార్ వరలక్ష్మి ఆదివారం రోజున ఆకస్మికంగా తనిఖీచేసి ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి బూతు లెవల్ అధికారులు బిఎల్ఓ లతో పనితీరును పరిశీలించారు. ఇప్పటివరకు ఆన్లైన్ చేసుకున్నటువంటి 40% వరకు ఆన్లైన్ అయినట్లు తాసిల్దార్ వరలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి అర్హులైన పౌరుడు తప్పనిసరిగా ఓటర్ జాబితా తన పేరును నమోదు చేసుకోవాలని సూచించారు 2002 ఓటర్ జాబితా ప్రకారం కుటుంబ పెద్దలు తాతా-నాన్న అమ్మమ్మ తదితరుల ఏపీకె ఓటర్ గుర్తింపు కార్డు ఆధారంగా అవసరమైన వివరాలు పూర్తిచేసి నిర్దేశించిన గడువులోగా ఆన్లైన్ నమోదు పూర్తి చేసుకోవాలని తాసిల్దార్ వరలక్ష్మి తెలియజేశారు. అలాగే బిఎల్ వాళ్ళు ఇంటింటికి వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించి ఎవరు ఓటు జాబితాకు దూరంగా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలయకుండా కలవకుండా పాదదర్శకంగా వేగవంతంగా సేవలను అందించాలని చూసించారు.

## ఇందిరమ్మ ఇల్లు
# అంటే ఒక జీవిత కాలపు కల

- **ఇటుకలతో కట్టిన నాలుగు గోడలు కాదు**



**కొత్తపల్లి, జూలై 12 (జనంసాక్షి):** ఆదివారం రోజు కొత్తపల్లి మండలంలోని ఎక్కమేడు పెద్దపుర్ గ్రామంలో నూతన ఇల్లు గృహ ప్రవేశాలు చేయడం జరిగింది. పేదవారి సొంతింటి కల నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అంటే ఇటుకలతో కట్టిన నాలుగు గోడలు కాదు ఒక జీవిత కాలపు కల ఒక కుటుంబంనికి ఆత్మ గౌరవం అని కొనియాడారు. ఈ గృహ ప్రవేశం సందర్భంలో కొత్తపల్లి ఎమ్మార్వో జయరాములు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుతో
# పేదల సొంతింటి కల సాకారం



**గుండుమాల్, జూలై 12 (జనం సాక్షి):** నిరుపేద జీవితాలలో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆదివారం నారాయణ పేట జిల్లా డిసిసి ఉప అధ్యక్షులు సుంకిరెడ్డి సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గుండు మాల్ గ్రామంలోని 3వ వార్డుకు చెం దిన గొల్ల నాగమ్మ, మల్లప్ప గారి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంను ఘనంగా నిర్వహించరు. కొత్త ఇంట్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని కొబ్బరికాయ కొట్టి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్యంలో రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతను ఇస్తు గుడిసెలు లేని రాష్టంగా పేరు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్, వార్డు సభ్యుల బద్రి రవి, మండల నాయకులు గంగాధర్ గౌడ్, సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ



**రాజోలి, జులై 12 (జనంసాక్షి) :** విద్యాభ్యాసానికి దూరం అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో రాజోలి మండలంలోని పెద్దధన్వాడ గ్రామంలో డివైన్ వరల్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 20 మంది పేద బాలికలకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.సురేష్ మాధవరం విద్యార్థినులకు సైకిళ్లను అందజేసి మాట్లాడారు. ప్రతి బాలికకు విద్య హక్కు అని, ఆ హక్కు సాకారానికి సేవా సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. సైకిళ్ల పంపిణీ వల్ల విద్యార్థినులు పాఠశాలకు సులభంగా రాకపోకలు సాగించడంతో పాటు వారి విద్యాభ్యాసం మరింత సాఫీగా కొనసాగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం గ్రామ యువ సామాజిక కార్యకర్త పవన్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన డివైన్ వరల్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ, బాలికల సాధికారత కార్యక్రమంలో భాగంగా సైకిళ్లను మంజూరు చేసి సామాజిక బాధ్యతను చాటుకోవడంతో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో జనసేనుల ఆత్మీయ సమ్మేళనం

- **జనసేనలో పలువురి చేరిక**



**నారాయణపేట, జూలై 12(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రం లోని లక్ష్మీ బకేటు హాల్లో ఆదివారం నారాయణపేట నియోజకవర్గ జన సేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా నారాయణపేట పట్టణం లో కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీ పురవీధుల గుండా నిర్వహించారు.సమావేశంలో నారాయణపేట జిల్లా కార్యకర్తలతో పాటు సరిహద్దులో ఉన్న కర్ణాటక నుండి 50 మంది పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీలో చేరడానికి వచ్చి నేడు 200 వందల మంది రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమసాగర్ చేతుల మీదుగా జనసేన కండువా కప్పుకుని పార్టీ లోకి చేరారు. కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా నాయకులు రాష్ట్ర జనసేన నాయకులు నారాయణపేట ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ నారాయ ణపేట నాయకులు నర్సింహా మద్దూర్ నాయకులు అశోక్ కోడంగల్ నాయకులు హన్మంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో జనసేన పార్టీ నీ విస్తృతం చేయాలని కోరారు.

## మల్కాపూర్ చెరువులో
# మునిగి ఇద్దరు డిగ్రీ విద్యార్థుల మృతి



**కొండాపూర్, జూలై 12 (జనంసాక్షి):** మండల పరిధిలోని మల్కాపూర్ చెరువులో శనివారం విషాదం చోటుచేసుకుంది. చెరువులో ఫోటోలు దిగుతూ లోతైన నీటిలోకి వెళ్లిన ఇద్దరు డిగ్రీ విద్యార్థులు మునిగి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తారా డిగ్రీ కాలేజీకి చెందిన ఐదుగురు స్నేహితులు శనివారం సాయంత్రం ఆటోలో మల్కాపూర్ చెరువు వద్దకు వెళ్లారు. వారిలో ఒకరు ఒడ్డున నిలబడి ఫోటోలు తీస్తుండగా, మిగిలిన నలుగురు చెరువులోకి దిగి ఫోటోలు దిగుతున్నారు. ఈ క్రమంలో ఈత రాని సతీష్ (17), జోగిపేట మరియు ప్రశాంత్ (19), ఝురాసంగం చెరువులోని లోతైన ప్రాంతంలోకి వెళ్లి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మునిగిపోయారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రైతులకు సేవలను మరింత చెంతకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**కేటీదొడ్డి, జూలై 12(జనంసాక్షి):** రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలను సకాలంలో మరియు నాణ్యమైన రీతిలో అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం” అని గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కె.టి.దొడ్డి మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ (ఇజమీా) సెంటర్‌ను ఎమ్మెల్యే గారు ఈరోజు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి షాప్ యజమాని గోపి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గారు తన చేతుల మీదుగా స్థానిక రైతులకు ఎరువులను (ఫర్టిలైజర్స్) పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...

?”రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి గ్రామాల పరిధిలోనే నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ఈ నూతన ఇజమీా సెంటర్‌ను ప్రారంభించడం జరిగింది. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ఇలాంటి ప్రభుత్వ గుర్తింపు పొందిన కేంద్రాల ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలి. నియోజకవర్గంలోని ప్రతి రైతుకూ అండగా ఉంటూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది.” అని పేర్కొన్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు...**

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచులు నారాయణ, పవన్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి, ముఖ్య నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, ఉరుకుందు, యుగేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి, శేఖర్, రంగారెడ్డి, అమరేష్, మహాదేవ్, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ



**మిడ్జిల్, జులై 12 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జడ్చర్ల ఎన్నికల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆదివారం మండలంలోని వేముల గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 258ను, వెలుగోముల గ్రామం పోలింగ్ కేంద్రం నెం. 239ను, బైరాన్ పల్లి పోలింగ్ కేంద్రం నెంబర్ 231 లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు నమోదైన డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షించారు. ఈ పోలింగ్ కేంద్రాల పరిధిలో అత్యల్ప డిజిటైజేషన్ నమోదును గమనించిన అదనపు కలెక్టర్ ఏన్యూమరైజేషన్ ఫారాల డిజిటైజేషన్ను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

బి.ఎల్.ఓ లు ఎన్యుమరేషన్ ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఏఈఆర్ఓ.తహసీల్దార్, రాఘవేందర్ రెడ్డి జిపిఓలు, బీఎల్ఓ సూపర్వైజర్, ఆయా గ్రామాలగ సర్పంచ్,లు బీఎల్ఓలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

# అధ్యక్షురాలిగా పెద్దమారు ధనలక్ష్మి ఎన్నిక



**వనపర్తి బ్యూరో, జూలై 12 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా వనపర్తి పట్టణ 21వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి పెద్దమారు ధనలక్ష్మి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో మొత్తం 127 ఓట్లు పోలవగా, ఆమె 81 ఓట్లు సాధించి అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా నందిహిల్స్‌లోని వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి నివాస కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు పెద్దమారు ధనలక్ష్మితో పాటు అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. అసోసియేషన్ అభివృద్ధి కి నూతన కమిటీ సమిష్టిగా కృషి చేసి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అధ్యక్షురాలిగా ఎన్నికైన పెద్దమారు ధనలక్ష్మి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సంక్షేమం, మిల్లర్ల సమస్యల పరిష్కారం, అసోసియేషన్ బలోపేతం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## జోషి వెంకటరమణ కుటుంబానికి

# బీజేపీ నేతల పరామర్శ.. అండగా ఉంటామని భరోసా

- దశదినకర్మ సందర్భంగా నివాసానికి వెళ్లిన మండల నాయకులు
- జ్ఞాపకార్థం ఫ్రేమ్ చేసిన ఫొటోను కుటుంబ సభ్యులకు అందజేత



**గండీడ్, జూలై 12 (జనంసాక్షి):** గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన ప్రముఖ పండితులు జోషి వెంకటరమణ అకాల మరణం పట్ల మండల భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వారి దశదినకర్మ (12వ రోజు కార్యక్రమం)సందర్భంగా మండల బీజేపీ నాయకులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా, వెంకటరమణ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ,కష్టసమయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

అలాగే వెంకటరమణ గారి జ్ఞాపకార్థం ప్రత్యేకంగా ఫ్రేమ్ చేయించిన వారి చిత్రపటాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి నివాళులర్పించారు.

ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కె.విజయ్ కుమార్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు గడ్డమీది మల్కయ్య,రాజు,మండల ఉపాధ్యక్షులు సి.వెంకటేష్,బద్రీశ్వర్, మండల బీజేవైఎం అధ్యక్షుడు యాదగిరి,మాజీఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చాకలి బాలయ్య,ఎస్సీ మోర్చా,మండల అధ్యక్షుడు దొడ్డే రాములు,గ్రామ బీజేపీ వార్డు సభ్యులు కాకి ఆంజనేయులు,ఒగ్గు నరేష్,శక్తి కేంద్రం ఇన్‌చార్జీలు గొడుగు రాములు,కె.నరేందర్,బూత్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్,భూకలి శ్రీను,బీజేపీ నాయకులు నీరేటి గోపాల్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- రాజోలి ఎస్ఐ కిరణ్ కుమార్



**రాజోలి, జులై 12 (జనంసాక్షి):**రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో ఆదివారం రాజోలి ఎస్ఐ కిరణ్ కుమార్ గ్రామస్తులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్ లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిల్లల భద్రత దృష్ట్యా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు.

# ఎస్ఐఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- అర్హులంతా ఓటరు నమోదుకు ముందుకు రావాలి



**కల్వకుర్తి,జులై12,(జనంసాక్షి):** కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జీపీఓ స్వామి, బీఎల్ఓ శ్రీకర్,బీఎల్ఏ అయితపాగా సంతోష్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు. 21 ఏళ్లు పూర్తైన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ స్వామి, బీఎల్ఓ శ్రీకర్, బీఎల్ఏ అయితపాగా సంతోష్ ఓటర్లకు అవగాహన కల్పించారు.

## ధరూర్‌లో రూ.339.39 కోట్ల

# రహదారుల అభివృద్ధి పనులకు భూమిపూజ

**గద్వాల, జూలై 12 (జనంసాక్షి):** గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో రూ.339.39 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారుల అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం సోమవారం (13-07-2026) ఉదయం 10:00 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతుండగా, గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో, వ్యవసాయ మార్కెట్ యార్డు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు, కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ శ్రేణులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, గద్వాల ఒక ప్రకటనలో కోరింది.

# ఆర్టీసీలో నిబద్ధతతో సేవలందించిన శ్రీనివాస్‌రెడ్డి

- ఉద్యోగ జీవితానికి వీడ్కోలు
- పదవీ విరమణ అభినందన సభ
- పాల్గొని సన్మానించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి



**మెదక్ బ్యూరో చీఫ్, జులై 12 (జనంసాక్షి):** పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి. శ్రీనివాస్‌రెడ్డి ఆర్టీసీలో ఇన్‌చార్జి అకౌంట్స్ ఆఫీసర్‌గా సుదీర్ఘకాలం నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి హాజరై శ్రీనివాస్‌రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించి సహోద్యోగుల ప్రశంసలు పొందడం గొప్ప విషయమన్నారు. ఆర్టీసీలో సుదీర్ఘకాలం సేవలందించిన శ్రీనివాస్‌రెడ్డి సేవలు సంస్థకు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా కార్యక్రమాలకు కొత్త ఆరంభమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సమాజ సేవలోనూ చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ కౌన్సిలర్ మాయ. మల్లేశం, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సోములు వెంకటేశం సెట్, మదన్ మోహన్ రావు ,గంజి ప్రభాకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మూడు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కాలా నమక్ వరి

• **పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**కొమురవెల్లి, జూలై 12 (జనంసాక్షి):** కొమురవెల్లి మండలం రసూలబాద్ గ్రామంలో శనివారం రోజున ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో సయ్యద్ సాజిద్ వ్యవసాయ క్షేత్రంలో ఐదు ఎకరాలలో 3000 సంవత్సరాల చరిత్ర కలిగి గౌతమ బుద్ధుడు ఆహారంగా తీసుకున్న విత్తనాలను దక్షిణ భారతంలో మొదటిసారిగా సాగు చేయడంతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి పంటను స్వయంగా వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ ఈ వడ్ల గురించి తెలుపుతూ నలుపు రంగులో ఉండి ఆకర్షణీయంగా ఉంటు బియ్యం మాత్రం పూర్తిగా తెలుపు రంగులో వస్తాయి. ఈ బియ్యం లో గ్లైసెమిక్ ఇండెక్స్ 49 శాతం ఉండడం వలన షుగర్ వ్యాధిని పూర్తిగా తగ్గిస్తుంది. దీంట్లో ప్రోటీన్ 11% ఉండడం వలన పిల్లలకి పెద్దలకి తక్కువ ఆహారంతో ఎక్కువ శక్తినిస్తూ, రోగ నిరోధక శక్తి, జ్ఞాపకశక్తి ,ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ బియ్యంలో ఉండే ఐరన్ వలన మహిళల్లో వచ్చే రక్తహీనతను తగ్గించి చురుకుదనాన్ని పెంచుతుంది.గుండెకు మేలు చేసే గుణాలైన ఈ బ ఫైబర్, బి12, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. షుగర్ వ్యాధితో బాధపడే వాళ్లకు ఈ బియ్యము ఒక చక్కటి పరిష్కారంగా ఉపయోగంచుకోవచ్చు. ఈ బియ్యం వండుతున్నప్పుడు చక్కటి సువాసన కూడా వస్తుంది ఈ బియ్యం పైన భారతీయ వరి పరిశోధన సంస్థ వారు పరిశోధన చేసి ఈ బియ్యంలో అనేక పోషకాలు ఉన్నట్టు గుర్తించారని ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది .అదేవిధంగా ఈ సంవత్సరం ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో 20 మంది రైతులకు ఉచితంగా విత్తనాలు ఇచ్చినట్టు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారం ద్వారానే అన్ని రకాల జబ్బులు వస్తున్నాయి. మంచి నాటు విత్తనాలని సేంద్రియ వ్యవసాయంలో పండించుకుని తింటే ఉన్న జబ్బుల్ని తగ్గించుకోవచ్చు, అదేవిధంగా భవిష్యత్తులో జబ్బులు రాకుండా ఉండవచ్చు అని, అంతరించిపోయిన నాటు విత్తనాలు తీసుకొచ్చి పండించి నేటి సమాజానికి తెలియజేస్తున్నందుకు ఆత్మ కమిటీ చైర్మన్ ను ప్రశంసిస్తూ చిన్న సన్న కారు రైతులకు వీటి పట్ల అవగా పెంచుతూ,గ్రామాలను సేంద్రీయ వ్యవసాయం ,నాటు విత్తనాల సాగు వైపు తీసుకెళ్లాలని, రైతులకు రైతు సంఘాల ద్వారా ఇటువంటి పంటలను పండించి మార్కెట్ చేసుకునే విధంగా తయారు చేయండి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ గున్రెడ్డి గురువారెడ్డి, రసూలబాద్ గ్రామ మాజీ సర్పంచ్ స్వామి, ఎఫ్ పీసి కార్యదర్శి బండ కింది బాపురాజు, ఎఫ్ పీసి డైరెక్టర్ శీర్ల నరసయ్య, సీఈవో రాజశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**సిద్దిపేట/కుకునూర్‌పల్లి, జులై 12 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తూముకుంట ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, రిబ్బన్‌కట్. అక్షరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు నర్సారెడ్డి నాయకత్వంలో ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపు నిచ్చారు. మండల అధ్యక్షుడు ప్రతి కార్యకర్తతో సమానత్వం పాటిస్తూ అందరి సమస్యలను తీర్చాలని, ప్రతిక్షణం సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందూరి ఐలయ్య, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూం రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కొండపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల కనకరాములు, మాజీ అధ్యక్షులు లింగారావు, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ పుట్ట వెంకట్, రాగం వెంకట్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్టేట్ ప్రెసిడెంట్ కంకణాల మల్లేశం, సిద్దిపేట జిల్లా బైండ్ల భవానయ్య, సంఘం జిల్లా అధ్యక్షులు మారపాక శివకుమార్, టి.డబ్ల్యూ.జె.ఎఫ్. స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎండి షాదుల్లా, మండల మాజీ ఉపాధ్యక్షులు ఎం.డి అష్రఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చలి రవీందర్, ఎండి బాబు,పత్తిరి రాము, పత్తిరి స్వామి,మెరుగోజి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీదర్ రోడ్డుపై ప్రమాదకర మారిన గుంతల పూడ్చివేత

• **సేవ నిరతను చాటుకున్న సర్పంచ్ రేవంత్**





**న్యాల్‌కల్, జూలై 12, (జనంసాక్షి):** గత కొన్ని సంవత్సరాలుగా అత్యంత ప్రమాదకరంగా మారిన గుంతల పూడ్చి వేతకు అధికార యంత్రాంగం దృష్టి సారించక పోవడంతో వాహన చోదకులు, ప్రయాణికులు తరచుగా ప్రమాదాల గురై ప్రాణాలను కోల్పోయారు. జహీరాబాద్ - బీదర్ రోడ్డు, మండలంలోని గణేష్ పూర్ (కొత్త కాలనీ) సమీపంలోని బీటీ రోడ్డుపై పలుచోట్ల మోకాలు లోతు గోతులు ఏర్పడ్డాయి. ఇటీవలే మండలంలోని వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మరో వ్యక్తికి తృటిలో ప్రాణాపాయం తప్పిన విషయం తెలిసిందే. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారు లు దృష్టి సారించక పోవడంతో.. ఎట్టకేలకు హుస్సేళ్ళి గ్రామ సర్పంచ్ అందేల రేవంత్ కుమార్ గుంతలను పూడ్చి రోడ్డు ప్రమాదాలు జరక్కుండా దృష్టిసారించారు. ఆదివారం స్థానిక యువకులు, కార్మికులతో కలిసి కొంతమేర సొంత నిధులను వెచ్చించి పలు ప్రమాదకర గుంతలను పూడ్చి మెరుగు పరిచారు. ఎట్టకేలకు గుంతలను మరమ్మతులు చేపట్టడం పట్ల పలువురు ప్రయాణికులు, వాహన చోదకులు సర్పంచ్ చొరవపట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# కోతుల బెడద గ్రామస్తుల అవస్థలు

• **బోను ఏర్పాటు చేసిన సర్పంచ్**



**చిన్నశంకరంపేట, జులై 12 (జనంసాక్షి):** మండల కేంద్రమైన చిన్న శంకరంపేటలో కోతుల బెడద తీవ్రం కావడంతో గ్రామంలోని ప్రజలు చిన్నారులు బయటకు వెళ్లా లంటే భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా కోతులు గ్రామంలో సైలవిహా రం చేస్తు న్నాయి. ఇళ్లల్లోకి చొరబడి ఆహార పదార్థాలు,ఇతర వస్తువులను, ఎత్తుకెళ్లడంతో పాటు, పంటపొలాలను సైతం నాశనం చేస్తు న్నాయి. కోతుల బెడద తీర్చడానికి అటవీశాఖ అధికారులు, ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరు చున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ కోతుల పట్టి ఎందుకు బోన్లను ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు అభినందించారు

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్



**రాయికోడు, జూలై 12, (జనంసాక్షి):** మండల కేంద్రమైన రైకోడ్‌తో పాటు షాపూర్ గ్రామంలో ఆదివారం పలువురు లబ్ధిదారులకు సంబంధించి నూతన ఇందిరమ్మ గృహాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య,వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, పలువురు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళు నిరుపేదలకు మంచి వరం లాంటివని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, నాయకులు ఏ ప్రభాకర్, జీ విటల్, సంగమేశ్ పాటిల్, శ్రీనివాస్, ఏం శివకుమార్ ,భీమయ్య, ఎన్ పాండు, యాదవ్ రావు, మారుతి రావు, బాలయ్య,ఆర్ రాజు, డీలర్ బక్కప్ప,ప్రభాకర్ , సుభాష్, సునీల్, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ఏర్పాట్లు పూర్తి

• **కొల్చారం డాక్టర్ రమేష్**



**కొల్చారం, జూలై 12(జనంసాక్షి):** నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కొల్చారం మండలంలో 1-19 సంవత్సరాల వయసు గల 4057 పిల్లలను గుర్తించడం జరిగింది. కొల్చా రం మండలమునకు 4557 ఆల్బెండ జోల్ మాత్రలు సిద్ధంగా ఉన్నాయనీ కొల్చారం పీహెచ్ సీ డాక్టర్ రమేష్ తెలిపారు. చేతుల శుభ్రత వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు కొల్చారం మండలంలో నులిపురుగుల (నేష నల్ డి-వార్మింగ్ డే) నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆల్బెండజోల్ మాత్ర-కడుపులో పెరిగే నులి పురుగులను నిర్మూలిస్తుంది. పిల్లలలో మంచి ఎదుగుదలతో పాటు చురు గ్గా, మానసిక శారీరక ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ రమేష్ అన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణంతో వార్డు మరింత అభివృద్ధి

• **7వ వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్**



**చేర్యాల, జులై 12(జనంసాక్షి):** సీసీ రోడ్ల నిర్మాణంతో వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని 7వ వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్ అన్నారు. చేర్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిధులు నుండి విడుదలలో భాగంగా స్థానిక 7వ వార్డు మున్సిపల్ కౌన్సి లర్ పోతుగంటి ప్రసాద్ ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా, కౌన్సిలర్లు కొమ్ము రాజేశ్వరి నర్సింగ్ రావు, మహమ్మద్ ఖాజ, ఆరిఫా, ఒగ్గు వెంకటమ్మ మల్లేశం, గీతాంజలి రమేష్, నిమ్మ సుప్రజా రాజీవ్, సురేష్, సదానందం, మహమ్మద్ ఇజాజ్, చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, నాయకులు కాటం సంజీవయ్య, ఆడెపు చంద్రయ్య పూర్మా ఆగం రెడ్డి, పాల లక్ష్మీనారాయణ, పచ్చిమట్ల వెంకటయ్య, మంచాల చిరంజీవి, ఉడుముల బాల్రెడ్డి, ఆడేపు నరేందర్, అంబాల బుచ్చి రాములు, నీలం సన్నీ, ఆంజనేయులు, మొగిలి దినేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చీలాపూర్‌కు గ్రామ శాఖ అధ్యక్షునిగా అమర్ రాజు నవీన్



**బెజ్జంకి,జూలై 12,(జనంసాక్షి):** మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ స్థాయిలో నూతన కమిటీల ఏర్పాటు కొనసాగుతోందని బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని చీలాపూర్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా అమరాజు నవీన్,చీలాపూర్ పల్లె గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా గంగాధర మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల అధ్యక్షుడు శ్రీనివాస నియామక పత్రాలను అందించినట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ మానకొం డూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శానగొండ శరత్, లక్ష్మీనరసింహ స్వామి ఆలయ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఒంటెల సంపత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకటి రాములు, యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్,పాపయ్య,శ్రీహరి,కోటి,గంగాధర రామచంద్రం,మహేందర్‌తో పాటు పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ పై ప్రజలకు అవగాహన

• కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంజ మల్లేశం



చేర్యాల, జూలై 12 (జనంసాక్షి) : జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని కడవెర్గు గ్రామంలో ఆదివారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మంజె మల్లేశం ను గ్రామ కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ఎన్యుమరేషన్ ఫరాలను నేరుగా బీఎల్వో, బిఎల్ ఓ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్త, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుర్మ ఆగారెడ్డి, చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,జిల్లా స్పోక్ పర్సన్ కాటం సంజీవయ్య, లింగారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు భూమని బాలరాజు, ఉపాధ్యక్షులు ఆరుట్ల వినీత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను కాంగ్రెస్ నాయకులు వేగవంతం చేయాలి

• వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాయికోడు, జూలై 12, (జనంసాక్షి): కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన రాయికోడులోని ఎస్ ఎస్ పాటిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఎస్ ఐ ఆర్ పై కాంగ్రెస్ నాయకులు,బూత్ కమిటీ సభ్యులు, బిఎల్ఎతో నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, పలువురు నాయకులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ పారాలు నింపేందుకు ఓటర్లందరికి కాంగ్రెస్ నాయకులు సహకారం అందించాలని సూచించారు. బి ఎల్ వో ల సహకారంతో ఈనెల 20లోపు తప్పకుండా పూర్తిచేయించాలన్నారు. భారతదేశ పౌరసత్వం నిరూపించేందు కొరకే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇంకా ఏమన్నా డౌట్లు ఉన్నట్లయితే నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి విన్నవించాలని సూచించారు. 1955లో భారత రాజ్యాంగం పౌరసత్వ చట్టం తీసుకొచ్చిందని 1986 లో చట్ట సవరణ జరిగిందన్నారు. ఇంతవరకు భారతదేశంలో 8 సార్లు ఎస్ఐఆర్ ప్రక్రియ జరగగా 2002లో చివరిసారిగా జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఎన్యూమరేషన్ పారాలు తప్పకుండా నింపి బిఎల్వోలకు అందజేయాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ డాక్టర్ రాజేష్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కేదార్నాథ్ పాటిల్, యేసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విధ్యన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ పాటిల్ జ్ఞానేశ్వర్, మహమ్మద్ సుల్తాన్, సతీష్ కుమార్, చరణ్, నవీన్, నరేష్, హనుమాన్ గౌడ్, భీమయ్య, శాంత కుమార్, ప్రవీణ్, జి విటల్, ఏం శివకుమార్, సగమేశ్వర్,తులసి దాస్, వీరేందర్ పాటిల్, డీలర్ బక్కప్ప, మక్బుద్, పలువురు నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10 లక్షలతో మహిళా భవనానికి శంకుస్థాపన



శివ్వంపేట, జూలై12 (జనంసాక్షి): గ్రామా అభివృద్ధికీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ సింగాయపల్లి నారాయణ రావు పేర్కొన్నారు. శివ్వంపేట మండలం చిన్నగొట్టి ముక్క గ్రామంలో వీబీజీ రాంజీ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరైన సందర్భంగా ఆదివారం ఆయన గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, ముఖ్య నాయకులతో కలిసి మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని వెళ్లి గ్రామం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందడానికి శ్రమిస్తానని సర్పంచ్ నారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాపయ్య చారి, మాజీ ఎంపిటిసి నర్సింగరావు, మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, నాయకులు కిషన్ రావు, రామచంద్రరావు పెంటయ్య, వేణుగోపాలరావు లోహితరావు, మాధవరావు, వెంకట్రావు, వార్డ్ సభ్యులు రాములు, అనిల్ కుమార్, ప్రవీణ్, దుర్గయ్య, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకునూరులో ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు



చేర్యాల, జూలై 11(జనంసాక్షి): జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకునూరు గ్రామ అంగడి బజారు వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగాల శ్రీకాంత్ రెడ్డి, కోతి దాసు, పుప్పాల మహేందర్, శనిగరం రమేష్, కోయినేని శ్రీనివాస్,బీర రాములు, రణం ప్రశాంత్,కంతుల రాజు, బాపు శ్రీనివాస్, తాటికొండ చక్రధర్, శిగుళ్ల బీరయ్య, పందిళ్ళ అంజయ్య,పాల రాజయ్య, బోయిని ఎల్లయ్య, మల్లం యాదగిరి, మాధ మల్లయ్య, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శివ్వంపేట, జూలై12 (జనంసాక్షి): ఈ నెల 13న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శివ్వంపేట మండలం పిల్లుట్ల సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని శివ్వంపేట విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. పిల్లుట్ల 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చెట్ల కొమ్మలు తొలగించుట, అలాగే సబ్ స్టేషన్ మేనేజ్మెంట్ కోసం ఈ అంతరాయం కలుగుతుందని ఆయన చెప్పారు. కాబట్టి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల రైతులు, వినియోగదారులు టిజి ఎస్పిడిసిఎల్ శివంపేట్ సెక్షన్ కు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## కోహిర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..

• ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్ చేతుల మీదుగా ప్రారంభం..



కోహిర్, జూన్12 (జనంసాక్షి): రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇటీవల నూతన మండల, పట్టణ అధ్యక్షులను నియామించారు. కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సువర్ణ మల్లన్న పాటిల్‌ను నియామితులయ్యారు. ఆదివారం కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మల్లన్న పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదిష్టానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో కలిసి మెలిసి పార్టీ ప్రతిష్టిత కొరకు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్, మాజీ జడ్పీటీసీ రాందాస్, సర్పంచ్ లు విద్యాసాగర్, విష్ణు, అశోక్, సయ్యద్ అహ్మద్, లియాఖత్, రాజుకుమార్, అనిల్, వీరారెడ్డి, అమృతప్ప, కౌన్సిలర్ శిరీష, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, శంషూర్ అలీ, ముజఫర్, జీవరత్నం, జగదీశ్ రెడ్డి, కవెల్లి క్రిష్ణ, షౌకత్ అలి, మాణిక్యప్ప, మల్లికార్జున్ పాటిల్, బాపూజీ, మధుసూదన్ రెడ్డి, మామిడ్గి నర్సింలు, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## గన్ను వెంకటరెడ్డి జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రిజర్ విరాళంగా అందజేత



బెజ్జంకి,జూలై 12,(జనంసాక్షి): మండల కేంద్రానికి చెందిన కీ.శే.గన్ను వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె-అల్లుడు ఐలేని రాజాలక్ష్మి,మల్లారెడ్డి దంపతులు ఆదివారం సామాజిక సేవా దృక్పథంతో గ్రామ పంచాయతీకి ఒక బాడీ ఫ్రిజర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, ప్రజలు దాతలను అభినందిస్తూ,అత్యవసర పరిస్థితుల్లో మృతదేహాలను భద్రపరచేందుకు ఈ బాడీ ఫ్రిజర్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.కీ.శే.గన్ను వెంకటరెడ్డి స్మృతిని చిరస్థాయిగా నిలుపుతూ వారి కుటుంబ సభ్యులు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసించారు.బాడీ ఫ్రిజర్ అందజేత కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్(పెద్దన్న),ఉప సర్పంచ్ దుమాల మహేష్,వార్డు సభ్యులు తిప్పారపు మహేష్,లోనే నర్సింగరావు,పొట్ల పెళ్లి శివ,ఐలేని కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ఉదార హస్తం.. ప్రభుత్వ పాఠశాలకు రేకుల షెడ్డు నిర్మాణం



నంగునూరు, జూలై 12(జనం సాక్షి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ సమాజం తోడ్పడితే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మరోసారి రుజువైంది. నంగునూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మగ్దూంపూర్లో మధ్యాహ్న భోజన వంటశాల చిన్నదిగా ఉండటంతో వంట సిబ్బంది ఆరుబయట వంట చేయాల్సి వచ్చేది. ముఖ్యంగా వర్షాకాలంలో వంట ప్రక్రియకు తీవ్ర అంతరాయం ఏర్పడి, విద్యార్థులకు భోజనం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో కీర్తిశేషులు వాసరి ఎల్లయ్య గారి జ్ఞాపకార్థం ఆయన పెద్ద కుమారుడు వాసరి శివయ్య సుమారు రూ. 25 వేల వ్యయంతో రేకుల షెడ్డు నిర్మించి పాఠశాలకు అందించారు. దీంతో ఇకపై వర్షాలు, ఎండలు అనే తేడా లేకుండా సురక్షితంగా మధ్యాహ్న భోజనం తయారు చేసే అవకాశం కలిగింది. గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధి పట్ల సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన వాసరి శివయ్య సేవాభావాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సమన్వయం చేసిన గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్ మరియు వాసరి యాదమల్లులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజం కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనిస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత వెలుగొందుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నర్సారెడ్డి పై పీసీసీ చర్యలు తీసుకోవాలి



**తూప్రాన్, జూలై 12(జనంసాక్షి):** గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి పార్టీ వ్యతిరేక కార్యక్రమాల పాల్పడుతున్నందున పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇంటిని అతనిపై చర్యలు తీసుకోవాలని లేనిచో చలో గాంధీభవన్ నిర్వహిస్తామని రాష్ట్ర సర్పంచ్ మాజీ అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకులు చిట్కుల మైపాల్ రెడ్డి తెలిపారు. నర్సారెడ్డి చేస్తున్న వ్యవహారాలపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడికి ఫిర్యాదు చేశామని వెంటనే అతనిపై క్రమశిక్షణ చేయగా తీసుకోవాలని కోరినట్లు తెలిపారు తూప్రాన్ అతిథి గృహంలో నూతనంగా పిసిసి అధ్యక్షుని నియమితులైన తూప్రాన్ మనోహరాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ను సన్మానించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ అధికారికంగా ఉమ్మడి మండలల కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేయడం జరిగింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీకి అధిష్టానానికి వ్యతిరేకంగా పాల్పడుతున్నారని అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అహర్నిశలు పనిచేస్తూ ఆస్తులు సైతం అమ్ముకుంటూ పార్టీ కోసం రాత్రింబగలు కృషిచేస్తున్న నిజమైన కార్యకర్తలకు పదవులు ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ నుండి వలసలుగా వచ్చిన వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకుంటూ పదవులు కట్టబెట్టడం సరైనది కాదని అన్నారు. గత 25 సంవత్సరాలుగా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మీరు చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదని అంతెందుకు కాంగ్రెస్ లో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి నాయకునికి కార్యకర్తలకు మోసం చేసిన ఘనత నీకే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ ఇచ్చిన అధికారిక ప్రకటనకు విరుద్ధంగా కాదని అన్నారు. మనోహరాబాద్, తూప్రాన్ మండలాలలో మీకు ఎక్కడ గుర్తింపు లేదని జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కనీసం డిపాజిట్ తగ్గించుకోలేని చరిత్ర నీదని గుర్తుచేశారు. నేడు ఉమ్మడి మండలాలలో ప్రతి కార్యకర్త నీ పైన విపరీతమైన కోపంతో రగులుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మీరు చేస్తున్న ద్రోహం అంత ఇంత కాదని ప్రతి విషయాన్ని డబ్బులతో ముడి పెట్టుకోవడం తప్ప నీకు పార్టీకి, పార్టీ విశ్వాసానికి, పనిచేస్తున్న కార్యకర్తలకు పదవులు ఇవ్వడం చేతకాదని అన్నారు. ఆస్తులు కుడబెట్టుకోవడమే నీ పని అని అన్నారు తూప్రాన్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అమ్ముకున్నారని, తూప్రాన్ మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు ఓడిపోవదానికి నువ్వే కారణమని అన్నారు. తూంకుంట ఫ్యామిలీ డబ్బుల ఫ్యామిలి అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అప్సర్, బబ్లు, చిట్టి మిల్లు అనిల్ కుమార్, విశ్వరాజు జావేద్ భాష, ధర్మేందర్, పోతారం సర్పంచ్ పుట్ట మహేందర్, కొండాపూర్ సర్పంచ్ రాము మనోహర్ మండలాల కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెజ్జంకి అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు మానుకోవాలి

- సర్పంచ్ పై వాస్తవాలు ఎరుగని ఆరోపణలు కాంగ్రెస్ నాయకులకు సరికాదు
- ఉపసర్పంచ్ దుమాల మహేష్



**బెజ్జంకి,జూలై 12,(జనంసాక్షి):** బెజ్జంకి గ్రామ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు మాను కోవాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే నిరా ధార ఆరోపణలు చేయడం సరికాదని బెజ్జంకి ఉపసర్పంచ్ దుమాల మహేష్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ ఆదివారం మాట్లాడుతూ సర్పంచ్‌పై విమర్శ లు చేసే ముందు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పాలకవర్గం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో మోడల్ స్కూల్ పరిస్థితి దయనీయంగా ఉండేదని,అనంతరం ప్రజాప్రతి నిధుల కృషితో పాఠశాలలో మౌలిక వసతులు,అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఆ అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పాత్రను ప్రజలు గుర్తుంచుకున్నారని అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజీఎస్) కింద సుమారు రూ. 80లక్షల విలువైన పనులకు గ్రామ పంచా యతీ తీర్మానాలు ఇచ్చామని అన్నారు. ప్రస్తుతం వచ్చిన రూ. 8 లక్షల పనులను గ్రామ పంచా యతీ పాలకమండలి ద్వారా నిర్వహించాలని కోరితే, ఒక వ్యక్తి పేరు చెప్పి పార్టీ మారితేనే పనులు ఇస్తామని చెప్పడం వాస్తవం కాదా అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ పార్టీ తరఫున త్వరలోనే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చ రించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు వంగల నరేష్,వార్డు సభ్యులు తిప్పరపు మహేశ్,లింగాల వెంకటేష్,పొట్లపల్లి శివకృష్ణ,నాయకులు బండి రమేష్,కల్లూరి రవి, దొంతరవేణి శ్రీనివాస్, కమటం శ్రీనివాస్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామంచ పరుశురాం,ఒదెలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం మన సంస్కారం.. మొక్కలు పెంచడం మన బాధ్యత



**జడ్చర్ల, జూలై 12 (జనంసాక్షి):** పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర అత్యంత కీలకమని, మానవ మనుగడకు మొక్కలే ప్రాణాధారమని ప్రకృతి ప్రేమికులు స్పష్టం చేస్తున్నారు. "మొక్కలు నాటడం మన సంస్కారం అయితే, వాటిని కాపాడటం మన బాధ్యత" అనే నినాదంతో నేడు జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో పచ్చదనం పెంపుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. నేటి యాంత్రిక జీవనశైలిలో కాలుష్య కోరల నుండి బయటపడాలంటే మొక్కల పెంపకం ఒక్కటే మార్గమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను దత్తత తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నాటిన ప్రతి మొక్క మహావృక్షంగా ఎదిగే వరకు దానిని బిడ్డలా సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటి ఆవరణలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో నీడను ఇచ్చే చెట్లతో పాటు జామ, మామిడి, ఉసిరి వంటి ఫలసాయాన్నిచ్చే మొక్కలను నాటడం వల్ల పర్యావరణంతో పాటు పక్షులకు ఆవాసం, మనకు స్వచ్ఛమైన ఆహారం లభిస్తాయని వారు వివరించారు. వంటగదిలోని వ్యర్థ జలాలను మొక్కలకు మళ్లించడం వంటి చిన్నపాటి జాగ్రత్తలతో నీటి పొదుపును పాటించవచ్చని, అకాల వర్షాలు, భూతాపం వంటి ప్రకృతి వైపరీత్యాల నుండి భూమిని కాపాడుకోవడానికి ఇదే ఉత్తమ మార్గమని స్థానికులు చెబుతున్నారు. మొక్కలు నాటడం ఒక సంస్కారంగా, పెంచడం ఒక సామాజిక బాధ్యతగా మారుతున్న తరుణంలో జడ్చర్ల ప్రాంతాన్ని గ్రీన్ సిటీగా మార్చేందుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికులు పిలుపునిచ్చారు.

## శ్రీ మేరమ్మ యాడి ఆలయ గడప ప్రతిష్ఠాపన

- పూజలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ, జులై 12 (జనంసాక్షి):** వెల్దండ మండలం నగారా గడ్డ తండాలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ మేరమ్మయాడి దేవాలయంలో నిర్వహించిన గడప ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని,ఆలయ నిర్మాణం అమ్మవారి ఆశీస్సులతో త్వరితగతిన పూర్తవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఐక్యత, గ్రామ అభివృద్ధికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరు కుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ శారదా సాల్య నాయక్,ఉప సర్పంచ్ లలిత శంకర్,మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, వార్డ్ మెంబర్ శంకర్ నాయక్, బిచ్యా, గ్రామ పెద్దలు లాలు నాయక్, వశ్య నాయక్,లోకిలాల్, శ్రీను, నరేష్, రాము, సుమన్,లతో పాటు గ్రామ మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కుమ్మరి సంఘం నూతన అధ్యక్షుడిగా సూగురు రాములు ఏకగ్రీవ ఎన్నిక



**వనపర్తి,బ్యూరో జూలై 12 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు పిలుపు మేరకు వనపర్తి జిల్లా కుమ్మరి సంఘం నూతన జిల్లా కమిటీని ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు బుద్దారం నరసింహ, బొడ్డుపల్లి వెంకటస్వామి, బి. నరసింహ, వనపర్తి టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా వ్యాప్తంగా 14 మండలాల అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా సూగురు రాములును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, గౌరవ అధ్యక్షుడిగా సూగురు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా సూర్యవంశం (సుగురు) పరుశు రాముడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కోశాధికారులుగా సూగురు శ్రీనివాసులు, గుణగంటి స్వామిలను ఎన్నుకున్నారు.

జిల్లా ఉపాధ్యక్షులుగా వై.ఎస్. రాజశేఖర్, సూగురు నరేందర్, కోటయ్య, శేఖర్ మాసన్న, గోవిందులను ఏకగ్రీవంగా నియమించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు సూగురు రాములు, ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశురాముడు, గౌరవ అధ్యక్షుడు సూగురు వెంకటస్వామి మాట్లాడుతూ, కుమ్మరి కులస్థులు ఐక్యంగా లేకపోవడం వల్ల సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘాన్ని బలోపేతం చేసి, ప్రతి కుమ్మరి కుటుంబాన్ని సంఘం ఆధ్వర్యంలో ఒకే వేదికపైకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.

అలాగే 14 మండలాల అభిప్రాయాలను తీసుకుని త్వరలో జిల్లా యువజన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కుమ్మరి కులానికి రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలంటే అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి కుమ్మరి కుల సమస్యలు, హక్కులు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 14 మండలాల అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, జిల్లా కమిటీ సభ్యులు, ప్రచార కార్యదర్శులు, కార్యదర్శులు, మీడియా ఇన్‌చార్జిలు, ఎలక్ట్రానిక్ ,ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మెదక్ మండల అధ్యక్షుడు మార్గం నాగరాజు



**మెదక్, జులై 12(జనంసాక్షి):** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మెదక్ మెదక్ మండలం తిమ్మా నగర్ ర్యాలమడుగు శివాయిపల్లి గ్రామం లో సీఎంఆర్ఎఫ్ చెక్స్ మెదక్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్గం నాగరాజు, సర్పంచ్ల ఫోరం మెదక్ మండల అధ్యక్షులు యాదగిరి గౌడ్ సర్పంచులు రాజా గౌడ్,వేంకట్. రాములు, పవన్. ఈగ రాజు.రాజబాబు రమేష్ నర్సింలు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పథకం అమలులో నిర్లక్ష్యం వద్దు

- **కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 12(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రగతి పోర్టల్‌లో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం వివరాలను కూడా నిర్దేశిత విధానంలో నమోదు చేసి ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులు అత్యంత బాధ్యతతో పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.సమగ్ర శిక్ష అభియాన్ కింద జిల్లాలో కొనసాగుతున్న పాఠశాల భవనాల నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ వసతులు, ప్రహరీ గోడలు, మరమ్మతు పనులు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. చేపట్టిన ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేసి, పనుల పురోగతిని ప్రగతి పోర్టల్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వానికి పంపే సమాచారం పారదర్శకంగా, తప్పులులేకుండా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేకంగా సమీక్షించిన కలెక్టర్, ప్రభుత్వ మెనూ




ప్రకారమే నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం విద్యార్థులకు అందించాలని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, ఆహార నిల్వ విధానం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా మధ్యాహ్న భోజన వంటల్లో కట్టెల వినియోగానికి బదులుగా గ్యాస్ సిలిండర్లను పూర్తిస్థాయిలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ప్రతి పాఠశాలకు గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు మరియు ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా సిలిండర్ల కొరత ఉంటే వెంటనే గుర్తించి వాటి ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.జిల్లాలో ఉపాధ్యాయ శిక్షణను మరింత బలోపేతం చేసి నాణ్యమైన విద్యను ప్రోత్సహించేందుకు డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్



ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్) కళాశాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు తక్షణమే సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. భవనం ఏర్పాటు, భూమి లభ్యత, మౌలిక సదుపాయాలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల హాజరు పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదల, మౌలిక వసతుల కల్పన, సమగ్ర శిక్ష కార్యక్రమాల సమర్థవంతమైన అమలు వంటి అంశాల్లో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రతి పథకాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారులు బరపటి వెంకటయ్య, నూరుద్దీన్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్

- **రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**వెల్దండ, జులై 12 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు పడుతున్న ఇబందులపై ఘాటుగా విమర్శించారు. వెల్దండ మండల కేంద్రంలోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ ప్రజల దాహానికి సమాధానం చెప్పేదదెవరని, జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం మిషన్ భగీరథ ఉద్యోగుల సేవలకు ఇదేనా గౌరవం అని మండిపడ్డారు.వారి శ్రమకు తగిన గౌరవం ఇవ్వకుండా జీతాలు నిలిపివేయడం అన్యాయం.ప్రభుత్వం వెంటనే పెండింగ్ జీతాలను విడుదల చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సర్ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందని,శిక్షణ లేక ఇబ్బందుల్లో బీఎల్వోలు,దాని భారాన్ని ఓటర్లు మోస్తున్నారన్నారు.యూరియా యాప్ సాంకేతికత పేరుతో రైతులకు కొత్త కష్టాలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండలం మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ హన్మంతు,మాజీ సర్పంచ్లులు శేఖర్,సజ్య నాయక్, పార్టీ సీనియర్ నాయకులు కుడుముల శ్రీనివాస్ రెడ్డి,హన్మంతు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురి హత్యలు.. కారణమైన నిందితుడిని బహిరంగ ఎన్కౌంటర్ చేయాలి..

- **మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు డిమాండ్..**



**గండీడ్, జూలై12 (జనంసాక్షి):** షాబాద్‌లో జరిగిన ఆరుగురి హత్యల ఘటనపై ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య బహిరంగ ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ..నేటి సమాజంలో ఈఘటన సభ్య సమాజాన్ని కలచివేసిందని,నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రేమ వ్యవహారంలో ఏర్పడిన కక్షతో రాజ్‌కుమార్ యువతి కుటుంబానికి చెందిన ముగ్గురిని,అనంతరం తన భార్యతో పాటు ఇద్దరు కుమారులను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.ఇలాంటి అమానుష ఘటనలు మళ్లీ జరగకుండా చట్టం కఠినంగా అమలు చేయాలని,నిందితుడిని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని,డిమాండ్ చేశారు.

## ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్**

**నర్సాపూర్, జూలై 12 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని ప్రతి ఇంటి పరిసరాల్లో విధిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని నర్సాపూర్ పుర పాలక సంఘం కమిషనర్ చెరుకు సాయికుమార్ సూచించారు.

ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో, వర్షపు నీటితో పాటు గృహ వినియోగం అనంతరం విడుదలయ్యే నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూగర్భంలోకి రీచార్జ్ చేయడం వల్ల భూగర్భ జలాలు పెరిగి




బోరుబావుల్లో నీటి లభ్యత మెరుగు పడుతుందని తెలిపారు. దీంతో భవిష్యత్‌లో తాగునీటి సమస్యను అధిగమించ వచ్చన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల లోతట్టు ప్రాంతాల్లో ముంపు, వరదల తీవ్రత తగ్గడంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కాంక్రీటీ కరణ పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంటి యజమాని సామాజిక బాధ్యతగా భావించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

మున్సిపాలిటీ పరిధిలో 200 చదరపు గజాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భవనాలకు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## జీవో నంబర్ 25ను సవరించాలి

- **పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి**

**మెదక్ జులై 12(జనంసాక్షి):** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడం, ద్వారా నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ప్రాథమిక విద్యను బలహీనపరిచే జీవో నెంబర్ 25 ను సవరించి విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి తగ్గించే విధంగా సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యా యుల పోస్టులను కల్పించడం ద్వారా నాణ్యమైన విద్యను అందిం చేందుకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సూచనలు చేసి జీవో నం 25 ను.సవరించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అనుకూలంగా తరగతికి ఒక ఉపాధ్యాయుడు ని నియమించాలని.ఆయన. ఆదివారం రోజు మండల కేంద్రం లో హవేలీ ఘనపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు.సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంగమేశ్వర. లతో కలిసి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.




తెలంగాణ విద్యా వ్యవస్థకు పునాది ప్రాథమిక విద్య. పునాది బలంగా ఉంటేనే ఉన్నత విద్య బలపడుతుంది.. అని కానీ ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న పరిస్థితులు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని ప్రాథమిక స్థాయిలోనే అన్ని లక్ష్యాల ను మరియు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు జారీ చేసే ప్రతి ప్రాజెక్ట్ ను విజయవంతంగా పూర్తి చేయాలంటే వాటిని కిందిస్థాయిలో అమలు కావాలంటే ముందుగా పాఠశాలల్లో తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు ఉండాలని

ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కేవలం ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతోనే ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బోధన జరుగుతోందని, అలాంటి పరిస్థితిలో ఒకే ఉపాధ్యా యుడు అన్ని తరగతులకు బోధించడం అనేది చాలా ఇబ్బందిగా ఉన్నటువంటి పరిస్థితి అని ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు, గణితం వంటి ప్రధాన సబ్జెక్టులకు తగిన ఉపాధ్యాయులను నియ మించడం అత్యవసరం. అని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇదే స్థాయి విద్యా వాతావరణం కల్పించగలిగితే, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని. అందుకు ప్రాథమిక పాఠశాలల్లో సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులను నియమించడం, ప్రధానోపాధ్యా యుల పోస్టులను కల్పించడం, బహుళ తరగతుల బోధనను తగ్గించ డం ద్వారా ప్రాథమిక విద్యను బలోపేతం అయ్యే అవకాశం ఉందని ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తగిన సంఖ్యలో ఉపాధ్యా యులను నియమించాలి అని జీవో నెంబర్ 25ను సవరించి విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి తగ్గించాలి. తెలుగు, ఇంగ్లీషు, గణితం వంటి ప్రధాన సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్టును మంజూరు చేయాలి. కంప్యూటర్ విద్య అమలు చేయాలంటే అవసరమైన ఉపాధ్యాయులు మరియు శిక్షణను కూడా కల్పించాలి. బహుళ తరగతుల బోధనను దశలవారీగా పూర్తిగా తొలగించాలి. అని వారు రాష్ట్ర ప్రభుత్వాన్నీ కోరారు. ఈ సమావేశంలో పిఆర్టియు హవేలీ ఘనపూర్ శాఖ బాధ్యులు సుభాష్ రెడ్డి, సంగమేశ్వర్ , నందారం రఘుబాబు, రాజేందర్ రెడ్డి , త్యార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.